

# ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!

# ధరణి లేకుంటే దగాకోరులే..

- పహాణీ, పటేళ్ల రాజ్యం మళ్లొస్తది
- భూ పంచాయితీలు మొదలవుతాయ్
- పైరవీకారులు, లంచావతారులు పుట్టుకొస్తారు
- కాంగ్రెస్‌ను నమ్మేది లేదంటున్న రైతులు

## ధరణి తీసేస్తే రైతుకు తిప్పలే..

కాంగ్రెసోళ్లు అన్నట్లుగా ధరణి పోర్టల్ తీసేస్తే రైతులకు కష్టాలు మళ్లీ వచ్చినట్లే. గతంలో పట్వారీ వ్యవస్థ వల్ల రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా సీఎం కేసీఆర్ పరిశీలించి రైతులకు మేలు చేయాలన్న సదుద్దేశంతో రెవెన్యూ చట్టాన్ని మార్చి ధరణిని తీసుకు వచ్చిండ్రు. ఇప్పుడు తాసీల్దార్ కార్యాలయంలో పనులు చకచకా అవుతున్నాయి. మా భూములన్నీ కంప్యూటర్ అయినయ్. మా భూములను తారుమారు చేసే అవకాశం ఎవరికీ లేకుండా పోయింది. సీఎం కేసీఆర్ రైతుల పక్షపాతి, అయన ఏది చేసిన రైతుల బాగు కోసమే. కాంగ్రెసోళ్ల పిచ్చి మాటలు నమ్మి మోసపోము. ఈ మారు కూడా సీఎం కేసీఆర్ అవుతాడు. రైతుల బాగు కోరుకునే కేసీఆర్‌కే మా ఓటు.

**- పిట్టల రాముడు, రైతు, గోప్లాపురం, పెంట్లవెల్లి మండలం**

## మళ్లీ భూ పంచాయితీల కోసం కాంగ్రెస్ కుట్ర..



రాష్ట్రంలో ధరణి పోర్టల్ ఉండబట్టే రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా నాణ్యమైన సేవలు అందుతున్నాయి. ధరణి రద్దు చేస్తే రాష్ట్రంలో మళ్లీ భూ సమస్యలు ప్రారంభమవుతాయి. కాంగ్రెస్ నాయకులు అధికారంలోకి వస్తే ధరణిని తీసి బంగాళాఖాతంలో పడేస్తాం అంటున్నారు. ఆసలు ఆ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేది లేదు సచ్చేది లేదు. మర్చిపోయి పొరపాటున కూడా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే మళ్లీ రైతులు తాసీల్దార్ కార్యాలయాల చుట్టు కాళ్లకు చెప్పులు అరిగేలా తీరగవలిసి వస్తుంది. రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ భూములను కబ్జా చేసుకోవాడానికే ధరణిని రద్దు చేస్తామంటున్నారు. గతంలో వ్యవసాయ భూముల పట్టా కోసం రైతులు రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరిగి అలిసిపోయేవారు. ఇప్పుడు ధరణితో ఒక్క రోజుల్లోనే రైతులకు భూమి రిజిస్రేషన్ అయిపోతుంది. ఎటువంటి దళారులను ఆశ్రయించవల్సిన పని లేకుండా పోయింది. ధరణి ఉండటంతో భూముల లెక్కలు తెలుస్తున్నాయి. తెలంగాణ ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సాయంగా ఇస్తున్న రైతుబంధు డబ్బులు ఖాతాల్లో జమ అవుతున్నాయి. రైతులకు ఇంత సేవ చేస్తున్న సీఎం కేసీఆర్ వెంటే మా రైతులందరం ఉంటాం.

**- కుప్పిరెడ్డి భాస్కర్‌రెడ్డి, రైతు, ఆమనగల్లు**

## ధరణితో దళారీ వ్యవస్థ మాయం..



బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణి వ్యవస్థతో దళారీ వ్యవస్థ పూర్తిగా మాయమైంది. గతంలో భూముల రిజిస్ట్రేషన్ వ్యవస్థ పూర్తిగా గందరగోళంగా ఉండేది. కార్యాలయాల చుట్టూ రోజుల తరబడి తిరిగితే తప్పా రిజిస్ట్రేషన్ అయ్యేది కాదు. పాస్‌బుక్ వచ్చేది కాదు. సీఎం కేసీఆర్ తీసుకువచ్చిన ధరణి విప్లవాత్మకమైంది. రిజిస్ట్రేషన్ అయిన నిమిషాల వ్యవధిలో ప్రొసీడింగ్స్ అందడంతోపాటు పట్టాదారు పాస్‌బుక్ ఇంటికి వచ్చేలా ఏర్పాటు చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ధరణిని బంగాళాఖాతంలో కలుపుతామంటున్నారు. అలా చేయడం ద్వారా తిరిగి మళ్లీ దళారీ వ్యవస్థ పునరావృతమవుతుంది. రైతులకు ధరణి వ్యవస్థ చాలా ఉపయోగకరం. ధరణి ఉంటేనే రైతులందరికీ బాగుంటుంది.

**- బీ.లక్ష్మయ్య, రైతు, సంజాపూర్, కల్వకుర్తి మండలం**

## రైతులకు భరోసా ఏర్పడింది



ముఖ్యమంత్రి కేసీఆర్ ధరణి ఏర్పాటు చేయడంతో రైతులకు భరోసా కలిగింది. కాంగ్రెస్ నాయకులు చెప్పే మాటలు వినే వారు లేరు. ధరణి రద్దయితే డిజిటల్ రికార్డులో అధికారుల ఇష్టరాజ్యం ఉంటుంది. దీనితో గ్రామాల్లో రైతులు గొడవలు కక్షలు పెంచుకొని పోలీస్ స్టేషన్లో కేసులు పెట్టుకొని కోర్టుల చుట్టూ తిరిగే పరిస్థితి వస్తుంది. రైతులు భూ సమస్యలు పెంచుకొని అవమానాలు భరించలేక ఎంతో మంది రైతులు ఆత్మహత్య చేసుకున్న సంఘటనలు చూశాం. తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణి వ్యవస్థ బాగుంది. ధరణి తీసివేస్తే గ్రామాలలో భూ సమస్యలు పెరిగి మధ్య దళారుల రాజ్యం పెరిగి రైతులం త్రీవ ఇబ్బందులు పడతాం. దీనితో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా బ్యాంకు రుణం రైతు బంధు పథకాలను వినియోగించుకొని లబ్ధి పొందుతున్నారు. కాంగ్రెస్ నాయకులు ధరణి రద్దు చేస్తామని చెప్పడం సరికాదు. సీఎం కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రి అయితే రైతులు ఎంతో సంతోషిస్తారు.

**- బుచ్చిరెడ్డి, రైతు, పెద్దకొత్తపల్లి**


## భూములకు హక్కులు కల్పించారు..



సీఎం కేసీఆర్ వచ్చి ధరణి తీసుకొచ్చిండు. దీంతో ఇప్పుడే మా భూములపై మాకు నమ్మకం కలిగింది. కాంగ్రెస్ పాలనలో వీఆర్వోలు, గిర్దావర్లు ఏం చేసినా అడిగే వారు లేకపోలేదు. వారు ఒకరి భూమి మరొకరిపై చేసేవారు. ఇదెట్లైంది సార్ అంటే మాకేం తెలియదని డొంక తిరుగుడు సమాధానం చెప్పేవారు. సీఎం కేసీఆర్ సార్.. ధరణి ఏర్పాటు చేసి మా భూములపై మాకు హక్కు కల్పించిండు. మళ్లీ కాంగ్రెస్ వచ్చి ధరణి తీసేస్తే దళారుల రాజ్యం వచ్చి మేం ఇబ్బందులకు గురౌతాం. కాంగ్రెస్ మాటలు నమ్మి వారికి ఓటేసే ముచ్చటనే లేదు. కాంగ్రెస్ పాలనలో పొలం రిజిష్ట్రేషన్ చేసుకోవాలంటే తాలూకాకు వెళ్లి చేసుకోవాల్సిన పరిస్థితి ఉండేది. ఇప్పుడు సీఎం కేసీఆర్ పుణ్యమాని తాసీల్దార్ కార్యాలయంలోనే రిజిష్ట్రేషన్ నిమిషంలో అయిపోతుంది. ఇప్పుడు మాకు ఎంతో మేలుగా జరుగుతున్నది. ధరణి కొనసాగాలి, తిరిగి కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలి.

**- బుచ్చయ్య, రైతు, ఉమ్మాపూర్, వంగూరు మండలం**

## దళారుల ప్రమేయం తగ్గింది..



ధరణి తోనే భూములు సరైన భద్రత ఉంటుంది. కేసీఆర్ తెచ్చిన ధరణి పోర్టల్ ఎంతో బాగుంది. ఎలాంటి దళారుల ప్రమేయం లేకుండా భూముల రిజిస్ట్రేషన్ల తోపాటు వెంటనే మ్యుటేషన్ అయిపోతున్నది. భూముల అమ్మకాలు ఎంతో సులభతరం అయ్యాయి. గత కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో రిజిస్ట్రేషన్లు, మ్యుటేషన్లు కావాలంటే మొత్తం దళారుల రాజ్యమే ఉండేది. ముడుపులు ముడితే గానీ పని అయ్యేది కాదు. రెవెన్యూ కార్యాలయాల చుట్టూ ఏండ్ల తరబడి తిరిగినా జరగని పరిస్థితులు ఉన్నాయి. ఇప్పుడు ధరణితో ఆ సమస్యలు పూర్తిగా తొలగిపోయాయి. సీఎం కేసీఆర్ ముందు చూపుతో ధరణికి శ్రీకారం చుట్టిండు. ధరణిని కొనసాగించాలంటే సీఎం కేసీఆర్‌నే మళ్లీ గెలిపించాలి.

**- బన్నమోని శివ ,రైతు, వెల్దండ**

## రైతులకు కష్టాలు తప్పవు



కాంగ్రెస్ వస్తే రైతులకు గతం మాదిరిగానే మళ్లీ కష్టాలు తప్పవు. కేసీఆర్ ప్రభుత్వం వస్తేనే రైతులకు నిజమైన సంతోషం. దళారి రాజ్యం తీసుకొచ్చి నిరుపేద రైతులను దోచుకునేందుకు కాంగ్రెస్ నాయకులు పన్నాగం పన్నుతున్నారు. సీఎం కేసీఆర్ తెచ్చిన ధరణి పోర్టల్ ఎంతో బాగుంది. ఎలాంటి దళారుల ప్రమేయం లేకుండా భూముల రిజిస్ట్రేషన్లతో పాటు క్షణాల్లో మ్యుటేషన్ అయిపోతుంది. గత కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో మొత్తం దళారులు రైతులను మ్యుటేషన్, ఇతర భూ సమస్యలు పరిష్కరించేందుకు దోపిడీ చేసేవారు. రెవెన్యూ కార్యాలయాల చుట్టూ ఏండ్ల తరబడి తిరిగినా సమస్యలు తీరకపోయేవి. ధరణిని యథావిధిగా కొనసాగిస్తేనే రైతులకు న్యాయం జరుగుతుంది.

**- మాసుల బాలరాజు, రైతు, వెల్దండ**

## పట్వారీ వ్యవస్థతో మళ్లీ ఆగమే..



కాంగ్రెస్ నాయకులు మళ్లీ ధరణి తీసివేస్తే గ్రామాల్లో పట్వారి వ్యవస్థ మధ్య దళారుల తో రైతుల ఆగమై అనేక ఇబ్బందులు పడతారు. రైతులు వ్యవసాయ పనులు చేసుకోకుండా తాసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరిగి పడిగాపులు కాసే రోజులు చూసాం. దళారీ వెంబడి పట్వారీని కలిసేందుకు వేల రూపాయలు వసూలు చేసేవారు. సీఎం కేసీఆర్ రైతుల కష్టాలను కళ్లారా చూడడంతో ధరణి ఏర్పాటు చేసి రెవెన్యూ కార్యాయాల చుట్టూ రైతులు తిరగాల్సిన అవసరం లేకుండా చేశారు. రైతుల భూములు భద్రంగా ఉండాలంటే ధరణి ఉండాలి. ధరణి వల్ల రైతులకు బ్యాంకుల్లో రుణాలు ఒక రోజుల్లో అందిస్తున్నారు. ధరణి వచ్చిన తర్వాత రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సకాలంలో అమలు అవుతున్నాయి. ధరణి వల్ల పైరవీకారుల వద్దకు వెళ్లకుండా నేరుగా ఆన్‌లైన్లో చూసుకొని సంతోషం పడుతున్నాం. గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు చెప్పే ధరణి విషయాన్నీ రైతులం చర్చించుకొని కాంగ్రెస్ నాయకులను నిలదీస్తున్నాం. మళ్లీ పైరవీకారుల బాధలు లేకుండా సీఎం కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి కావాలి.

**- శ్రీనివాస్‌రెడ్డి, చంద్రకల్, పెద్దకొత్తపల్లి మండలం**